## కన్యాశుల్కము.

ఇది ఆంధ్రభాషలో చక్కని హాస్యరసప్రధానమగు నాటకము దీనినిగురించి తెలియనివారును లేక చూడనివారునుండరు. దీనిని నాటకులవాళ్లు ప్రదర్శించియున్నారు. ఆంధ్రభాషలో నిట్టిగ్రంథము వేఱొకటి లేదనిచెప్పవచ్చును. కొందఱి [illegible] మే ముద్రింపించితిమి. ఇందలి గిరీశముగారియొక్క మాటలు చదువుచుండిన [illegible] [illegible].

(గ్రంథకర్త శ్రీ గురజాడ అప్పారావుపంతులుగారు) వెల 1-[illegible]

## రసపుత్రవిజయము.

ఇది శ్రీ [illegible] గారిచే రచింపబడి చక్కని వీరరసప్రధానమయిన నాటకము. దీనిలోని [illegible] పద్యములు [illegible] చక్కని [illegible] [illegible] ముద్రించియున్నాము. వలయువారు వెంటనే [illegible]. వెల రు 1—0—0.

## కాళిదాసనాటకకథలు.

మహాకవి కాళిదాసునిచే సంస్కృతమున రచియింపబడిన శాకుంతలము, మాళవికాగ్నిమిత్రము, విక్రమోర్వశీయము, అను మూడునాటకములను వచనరూపముగా చక్కని భాషతో ముద్రించియున్నాము. వెల 0—12—0.

కర్రా అచ్చయ్య అండు సన్సు,

బుక్కుసెల్లర్సు, రాజమండ్రి.

సరససంగీతసాహిత్యభరతనిరతుఁ,
దర్థిజనకల్పవల్లి రంగాంబయల్లుఁ,
దఖిలవిద్యానిధిస్థాన మైనరాజ్మ
హేంద్రిపురి వచ్చి నన్ను వీక్షింప వచ్చి. ౬

వ. సముచితసత్కారంబు లంగీకరించి మదీయమనోగతం బెఱింగించిన సంతసించి.

ఉ. చిన్నటనాఁటనుండి మనచేసెడు నెయ్యముదోసమో, నిజం
బున్నదొ యిందు నే నెఱుఁగ; నోప్రియమిత్త్రుఁడ! సుబ్బరాయ! నీ
వున్నతిఁ జేయుకావ్యము లనూనసుధాలహరీసమంబు లౌ
చున్నవి నామనంబునకు; సౌఖ్యలకుప్పలు నీదుకబ్బముల్. ౭

శా. మాతోడల్లుఁడు సుందరాహ్వయుఁడు యాపృచ్ఛ్యసందేశముల్
చేతోమోద మెలర్ప ముద్రితముగాఁ జేసెం గదా ముల్; భవ
చ్ఛాస్త్ర్యంబున ని ష్ఠానర్పఁగలదృశ్యంపుంబ్రబంధం బెటుల్
ద్యోతింపం, బనిపూని హెచ్చరిక న చ్చోత్రింతు నే మిత్త్రమా. ౮

తే. గీ. మఱియు దీనిప్రయోగంబు తెలుఁగుఁ బాడ
నాకు వేడుక పొడముచున్నది వయస్య!
త్వరగ రచియింపు; దానికి పలయు తెరలు
మొదలుగా సిద్ధపఱచు చుండెదను నేను. ౯

తే. గీ. కొంచెమైనను నాకుఁ గల్గినను గావ్య
కరిచయముకల్మి నీకతృపటిమఁ గాదె?
బంధుగురుమిత్త్రిభావముల్ పొదుకొన్న
వసలి వీ, వట నాయెన రసద? సఖుఁడ! ౧౦

వ. అని యనేకప్రకారంబుల నపారస్నేహపారవశ్యంబు నౌదార్యంబు నాత్మౌత్సుక్యం
బునుం దేటపడం బలికి వేగిరించిన.

ఆ. వె. అరస గురియువాన కారంభమట్లు, నా
యనుఁగువచనములకు నంతరంగ
మందుఁ గోర్కె పొడల, నానందమునఁ దేలి
గ్రంథరచన సేను గడఁగినాఁడ. ౧౧

వడ్డాది-సుబ్బారాయఁడు.

ఇప్పుడు సంభవం బయినయీ పెనుముప్పున కేన కారణంబ;
బప్పుడు పంచినా నవినయంబునకున్ నినుఁ; గావ నియ్యోధన్. ౬.

(మూర్ఛిల్లుచున్నాఁడు.)

సూతు — రాజా! ఊఁ అడిల్లు మూఁ అడిల్లుము.

దుర్యో — (తెలివి వచ్చి) ఇస్సీ! సూత! ఏమి పని చేసితిః?

తే. గీ. దుష్టమృగమున కెరి యిచ్చి తొలఁగి నట్లు,
శాలు, నాజ్ఞానుపత్త్రిఁ, గాసంగఁ దగిన
యనుజు దుశ్శాసనుని నరి కప్పగించి,
కటకటా! నాదుపాపిణము గాచికొంటి. ౭.

సూతు — మహారాజ! మార్గభేదు లయినయాలుఁగులచేతను, శక్తితోమర ప్రాసాదులచేతను మహారథు లందఱుఁ దెలివి దప్పి పడి పోవుటవలనను, దేవరయుఁ జేష్టలుదక్కి వాలిలుటవలనను రథమిట్లు మరలించితిని.

దుర్యో — సూతుఁడా! ఎంతవిరుద్ధము చేసితివి?

క. ఆపాండవపశు వైగడా
వ్యాపారిపుధ్యానులఁ దఁగివి నందమి గళైన్;
శాపని నత్తుటి సైజను
నాపాపియు నేనె గొయ్యిగనూ? యాది తప్పెన్. ౮.

(నిట్టూర్పు విడిచి యాకాశము చూచి) హా? హాతవిధీ! కృపాపరిహిత! భరతకుల విముఖ!

తే. గీ. చంపుకొని పాపుత్ర నన్నెటు సరగ నీవ,
పాపపున్యవదరునిబారిఁ బడఁగ నొల్లు;

సూతు — హాః! హారీ! ఏ మిది మహారాజా!

దుర్యో — సకల మగుబంధువర్గంబుఁ జంపుకొన్న
భ్రష్టునకు నాకు జయ మేల? రాజ్య మేల? ౯.

(సప్రహారుం డయి యొకపురుషుఁడు ప్రవేశించుచున్నాఁడు.)

పురు — అయ్యా! సారథిద్వితీయుం డగుదుర్యోధనమహారాజు నిచ్చోట మీరు చూచినారా? ఏ మిది! ఒక్కఁడును మాట లాడఁడు! కాని, ఇదిగోఁ బరికరములను ధరించినకొందఱుపురుషు లక్కడ గుంపుగా నగపడుచున్నారు. అక్కడకుఁ బోయి యడిగెదను. (చూచి) ఏ మని వా రందఱు గాఢముగా దెబ్బలు దగిలినతమ దేహవ్రద యమునఁ జిక్కుకొన్నఘనసన్నాహజాలదుర్భేద్యముఖంబు లయినశిరోముఖంబులనుగంక ముఖంబులతోడ మెలపునఁ బుచ్చుచున్నారు; కాఁబట్టి వీరి కాగొడవ తెలియదు. పోనీ

పురు — దేవా! చిత్తము.

దుర్యోధ — మఱియు నిట్లని కూడఁ జెప్పుము.

తే. గీ. అలుకుచు రహస్యమున మాట లాడువారి,
నుప్తులను, రోగులను గూడఁ, జూడ వలయుఁ;
బులుఁగులయెలుంగు, మృగములకలఁతె, రాచ
గుఱుతునడుగులు, నడవిలో నెఱుఁగ వలయు. ౨

పురు — చిత్తము దేవా! (నిష్క్రమించి మరల వచ్చి సంతోషముతో) దేవా! పాంచాలకుఁడు వచ్చినాఁడు.

దుర్యోధ — శీఘ్రముగాఁ దీసికొని రా.

పురు — (నిష్క్రమించి పాంచాలకునితో మరల వచ్చి) ఇదిగో! రాజుగారు; సన్నిధికిం బొమ్ము.

పాంచా — (సమీపించి) దేవా! జయముజయము. దేవరకును దేవేరికినిఁ బ్రియముఁ దెలుప వచ్చితిని.

దుర్యోధ — భద్ర! పాంచాలక! దురాత్ముఁ డయినయాకౌరవాధమునిజాడ, యే మయినఁ దెలిసినదా యేమి?

పాంచా — దేవా! జాడ మాత్రమే కాదు; దేవీకేశాంబరాకర్షణమహాపాతకహేతుభూతుం డగునాదురాత్ముఁడే తెలిసికోఁబడెను.

దుర్యోధ — (సంతోషముతోఁ బాంచాలకునిఁ గౌఁగిలించుకొని) భద్ర! మేలు మేలు! ప్రియ మెఱింగించితివి. మఱి కంటి కగపడినాఁడా?

పాంచా — దేవా! యుద్ధమున కగపడినాఁడా యనుండు.

ద్రౌప — (భయముతో) ఏమి నానాథుఁడు సమరగోచరుఁడై యున్నాఁడా?

యుధి — (సంశయముతో) నిజముగా మాతమ్ముఁడు యుద్ధములోనే యున్నాఁడా?

పాంచా — మహారాజుగారితో నేను మఱియొకలాగు మనవి చేసికొందునా?

యుధి — తే. గీ. కారణము లేకయే మది కలఁతపడుచు,
నూరక వివేకహీనత నొందుచుండె;
గదను ధరియించుభీమువిక్రమ మెఱిఁగియు,
సందియముఁ బొందుచున్నాను జయమునందు. 3

(ద్రౌపదివంకఁ జూచి యామెమోమునుండి కన్నీళ్ళు దుడిచివేయుచు) ఓసుక్షత్రియారాలా!

